మినీ కథ

# ఆదర్శం

**– పులిపాక కనకదుర్గ**

సారథి గారాని చూసి రెండు రోజులైంది!

ప్రతిరోజు ఓ గంటయినా ఆయనతో మాట్లాడందే నాకస్సలు తోచదు. అక్కడికి రెండు సార్లు వాళ్ళింటికి వెళ్ళొచ్చాను. ఎవరో బంధువులు వచ్చారట వాళ్ళకు సిటీ చూపించటానికి ఆయన రెండు రోజులు సెలవు పెట్టాడట. ఇదీ నేను తెలుసుకున్న విషయం.

సారథిగారూ నేనూ ఒకే ఆఫీసులో ఒకే సెక్షన్‌లో పనిచేస్తున్నాం. ఏడాది క్రితం ప్రమోషన్ మీద ఆయన మా బ్రాంచికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చారు. అవటానికి ఆయన ఆఫీసర్ నేను క్లర్క్ అయినా మా మధ్య గురుశిష్యుల అనుబంధమే ఎక్కువ. సారథిగారి భార్య కూడా ఉద్యోగస్తురాలే. చదువుకునే రోజుల్లో ఆవిడ గోల్డ్‌మెడలిస్ట్‌ట. అంతేకాదు ఆఫీసులో కూడా ఆవిడ ఎక్సలెంట్ వర్కరుట. ఈ మధ్యనే ఆవిడకు కూడా ఇక్కడికే ట్రాన్స్‌ఫర్ అయ్యింది.

సారిధిగారికీ నాకూ సాహిత్యం పట్ల ఉన్న మక్కువ మా స్నేహానికి పునాది అయితే ఆయన సంస్కారం, కలివిడితనం మా స్నేహం గట్టిపడటానికి దోహదం చేశాయి. సారథిగారో మంచి రచయిత కూడా. ఎన్నో సాంఘిక దురాచారాలను దుయ్యబడుతూ ఆయన రచించిన కథలు, నాటకాలు వన్నెంతో ముగ్ధుణ్ణి చేశాయి. అంతేకాదు ఆఫీసులో ఎవరికే సమస్య వచ్చిన సారథిగారివి తనకు చేతనైనా సాయం చేస్తారు.

అంతెందుకు ఆఫీసు వర్క్ విషయంలో ఆయన గైడెన్స్ నాకెంతగానో ఉపకరిస్తోంది. అలాంటిది ఆయనతో రెండ్రోజుల నుండీ మాట్లాకపోయేసరికి నాకెంతో వెలితిగా వుంది. కానీ చేసేదేమి లేదు గనక నెమ్మదిగా తొమ్మిది గంటలకు యింటికి చేరుకున్నాను. ఇంటికి రాగానే నీరజ చెప్పింది.

"మీకోసం సారథిగారు వచ్చి వెళ్ళారు. ఆయన వెంట ఇంకా ఎవరో ఉన్నారు. మీరు లేరనేసరికి వెళ్ళిపోయారు. అంతేకాదు ఇంకో రెండ్రోజులు ఆఫీసుకు రారట."

"అరెరె నాకోసం ఆయన వచ్చారా? నేనూ వాళ్ళింటికే వెళ్ళొస్తున్నాను" కొద్దిగా నొచ్చుకుంటూనే అన్నాన్నేను.

"పోన్లెండి ఇంతలో మునిగిపోయిందేమీ లేదు. రేపు ఆఫీసులు వెళ్ళే ముందర ఆయన్ని కలవండి" డైనింగ్ టేబుల్ మీద కంచాలు సర్దుతూ అంది విజమే రేపు ఆఫీసుకు వెళ్ళే ముందర ఆయన్ని కలిస్తే సరి. నన్ను నేను సమాధానపరచుకుని కాళ్ళూ చేతులు కడుక్కుని భోజనం కానిచ్చేను.

వంటిల్లు సర్దటంలో నీరజకు సాయం చేసి మంచంమీద మేను వాల్చేసరికి పదయ్యింది. నీరజ కూడా ఎంప్లాయి కావటంతో తనకు ఇంటిపనుల్లో సాయపడటం నాకు పరిపాటే.

మర్నాడు ఉదయం ఎప్పటికీ మల్లే నేనూ, నీరజా అయిదు గంటలకే మేలుకొన్నాం నీరజ బ్రష్ చేసుకుని కాఫీ కలిపేలోపూ నేను పిల్లలిద్దర్నీ లేపి వాళ్ళ చేత మొహాలు కడిగించి నేను కూడా బ్రష్ చేసుకున్నాను. తరువాత నీరజ వంట పనిలో నిమగ్నమయితే నేను పిల్లల్ని స్కూలుకు రెడీ చేసి నేను కూడా ఆఫీసుకు తయారయ్యాను. పిల్లల్ని స్కూల్ దగ్గర డ్రాప్ చేసి సారథిగారి ఇంటికి వెళ్ళేసరికి తొమ్మిదిన్నరయ్యింది.

నేను వెళ్ళే సరికి ఆయన ఇంట్లోనే ఉన్నారు. బంధువులంతా వెళ్ళిపోయినట్లున్నారు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఎన్నడూ లేంది ఆయన మొహంలో తీవ్రమైన ఆగ్రహం.

"ఎంటి సార్ అలా ఉన్నారు? ఎనీ ప్రాబ్లెమ్?" ఆయన ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ నెమ్మదిగా అడిగాన్నేను.

కొన్ని క్షణాల నిశ్శబ్దం తరువాత చెప్పారాయాన. "ఏం లేదయ్యా మా ఆవిడకు ప్రమోషన్ వచ్చింది. పోస్టింగ్‌కూడా సిటీకి దగ్గర ఊర్లోనే"

"ఇంత గుడ్‌న్యూస్ అలా నెమ్మదిగా చెప్తారేం సార్" విషయం తెలిశాక తేలిగ్గా అనేశాను.

నా మాటలకు నన్నో పిచ్చివాణ్ణి చూసినట్టు చూశారాయన

'ఏమయా! చంద్రం భార్య పై హోదాలో వుంటే భర్తను లక్ష్యపెడ్తుందా? అయినా భార్య చేత ఉద్యోగం చేయించేది ఆర్థికంగా సహాయంగా ఉంటుందన్న ఉద్దేశంలో గానీ, భార్యకంటే తక్కువ హోదాలో ఉండటానికి కాదు. నేనా మామూలు సెక్షన్ ఆఫీసర్ని ఈ ప్రమోషన్‌తో అది గెజిటెడ్ ఆఫీసర్ అయితే నాకేం విలువుంటుంది? అందుకే దానికి ప్రమోషన్ వద్దనేశాను" ఆ తరువాతాయన ఏం మాట్లాడుతోంది నాకు వినిపించలేదు.

"భార్యను సెకండ్‌రేట్ సిటిజన్‌గా చూసే ఈ మనిషినా నేనిన్నాళ్ళూ అమితంగా గౌరవించింది? ఆదర్శాన్ని కేవలం రాతలకు, ఇతరులకు పరిమితం చేసిన ఈ మనిషికి ఎన్ని ఆదర్శాలుంటే మాత్రం ఏం లాభం?"

'తనకంటే తక్కువ స్థాయి తెలివితేటలున్న వ్యక్తికి భార్య అయినందుకు ఇహ ఆమెకు గుర్తింపు లేకుండా పోవాల్సిందే? ' పట్టరాని కోపంతో లేచి నిలబడ్డాను. ఆయన నన్ను ఉండమని బలవంతం చేస్తున్నా వినకుండా వచ్చేశాను. ఆ తరువాత వారం రోజులకే సెక్షన్ మార్చించుకున్నాను.


మిమిక్రీ ఆర్టిస్టులకు

విజ్ఞప్తి

మిమ్మల్ని రాష్ట్ర ప్రజలకు మేం పరిచయ చేస్తాం. మీ ఫోటో మిమిక్రీలో మీ స్పెషాలిటీస్, ఎన్ని ప్రోగ్రామ్‌లు ఇచ్చింది, మీకొచ్చిన అవార్డుల వివరాలు రాసి పంపండి. 'ఈ వారం మిమిక్రీ స్టార్' శీర్షికలో ప్రచురిస్తాం.

**రూ. 2,50,000/-ల విలువైన బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

ప్రత్యేక బహుమతి: హీరోహోండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్, కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

కన్సొలేషన్ బహుమతులు:

'మ్యూచువల్ బెనిఫిట్ పథకము క్రింద కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై ఉదాహరణ ప్రకారం పోస్ట్‌కార్డ్/ ఇన్‌ల్యాండ్/ ఎన్వలప్‌పై ౯ గడులను రూపొందించండి. 6 నుండి 14 వరకు గల అంకెలను వాడండి. అడ్డముగా, నిలువుగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 30 రావాలి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే వాడాలి. మీ ఎంట్రీలను పోస్ట్‌కార్డ్/ ఇన్‌లాండ్/ ఎన్వలప్‌పై వ్రాసి 10 రోజులలోగా చేరులా ఆర్డినరీ పోస్ట్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటన్ వాచ్ గోల్డ్‌చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (AJSV),**
**Post Box No. 14, NEW DELHI-110 008**